సిద్ధ మంగళ స్తోత్రం

శ్రీమదనంత శ్రీవిభూషిత అప్పల లక్ష్మీ నరసింహరాజా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 1 ॥

శ్రీవిద్యాధరి రాధా సురేఖా శ్రీరాఖిధరా శ్రీపాదా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 2 ॥

మాతా సుమతీ వాత్సల్యామృత పరిపోషిత జయ శ్రీపాదా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 3 ॥

సత్య ఋషీశ్వర దుహితానందన బాపనార్యనుత శ్రీచరణా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 4 ॥

సవితృకాఠకచయన పుణ్యఫల భారద్వాజఋషి గోత్ర సంభవా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 5 ॥

దో చౌపాతీ దేవ లక్ష్మీ ఘనసంఖ్యా బోధిత శ్రీచరణా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 6 ॥

పుణ్యరూపిణీ రాజమాంబసుత గర్భపుణ్యఫల సంజాతా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 7 ॥

సుమతీనందన నరహరినందన దత్తదేవప్రభు శ్రీపాదా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 8 ॥

పీఠికాపుర నిత్యవిహారా మధుమతీ దత్తా మంగలరూపా
జయ విజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥ 9 ॥